RNI: TELTEL12215

https://youtube.com/@PrabhathasuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

RANGAREDDY, EDITION : 01, VOLUME :208 EDITOR: CHERUKU UPENDAR, DATE : WEDNESDAY 13 DECEMBER 2023 PAGES:4 RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 208 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : బుధవారం 13 డిసెంబర్ 2023 పేజీలు : 4 వెల : 5/-

## బీజేపీకి చరిత్ర తెలియదు

**- అమిత్‌షా వ్యాఖ్యలపై రాహుల్ ఆగ్రహం**

న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు



అమిత్ షా సహా బీజేపీ నేతలకు చరిత్ర తెలియదు. వారికి చరిత్ర తెలుస్తుందని ఊహించనూలేం. దానిని తిరగరాసే అలవాటు మాత్రం ఉంది. అందుకే పదే పదే దాన్ని తిరగరాస్తూనే ఉన్నారు" అని రాహుల్ అన్నారు..దేశంలో నెలకొన్న ప్రధాన సమస్యల

మిగతా 2లో



## నేపాల్‌పై భారత్ ఘన విజయం

**52 పరుగులకే ప్రత్యర్థి ఆలౌట్ : ఆసియా కప్-2023**

దుబాయ్- ప్రభాత సూర్యుడు

అండర్-19 ఆసియా కప్-2023 టోర్నీలో భారత యువ జట్టు ఘన విజయం సాధించింది. నేపాల్‌ను పది వికెట్ల తేడాతో ఓడించి సెమీస్ రేసులో ముందుకు దూసుకెళ్లింది. మంగళవారం నేపాల్‌తో తలపడ్డ భారత జట్టు టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకుంది. పేసర్ రాజ్ లింబాని ఏడు వికెట్లతో చెలరేగాడు. 9.1 ఓవర్లలో కేవలం 13 పరుగులు మాత్రమే ఇచ్చి బ్యాటర్లపై పూర్తి ఆధిపత్యం కనబరిచాడు. లింబానికి తోడుగా.. ఆరాధ్య శుక్లా రెండు, అర్షిన్ కులకర్ణి ఒక వికెట్‌తో రాణించారు. ఈ ముగ్గురు అద్భుత ప్రదర్శన కారణంగా.. నేపాల్ 22.1 ఓవర్లలోనే చాపచుట్టేసింది. భారత బౌలర్ల విజంభణ కారణంగా 52 పరుగులకే ఆలౌట్ అయింది. ఇక స్వల్ప

మిగతా 2లో

# పార్లమెంట్‌లో సీఈసీ, ఈసీ నియామక బిల్లు

**■ రాజ్యసభ నుంచి వాకౌట్ ■ లోక్‌సభలో రెండు బిల్లులకూ ఆమోదం**



న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఇతర ఎలక్షన్ కమిషనర్ల (నియామకం, సర్వీస్ షరతులు , పదవీకాలం) బిల్లును రాజ్యసభ ఆమోదించింది. ఈ బిల్లు ఎన్నికల సంఘం స్వతంత్రతను తొలగించి ప్రభుత్వ కమిటీగా కుదించిందని ఆరోపిస్తూ ప్రతిపక్షాలు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశాయి. ప్రధాని, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలంటూ ఐదుగురు సభ్యుల సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పును అధిగమించేందుకు మోడీ ప్రభుత్వం బిల్లు తీసుకొచ్చింది. మంగళవారం రాజ్యసభలో ఈ బిల్లును కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రవేశపెట్టారు. అనంతరం ఈ బిల్లుపై చర్చ జరిగింది. వివిధ పార్టీల నేతలు

మిగతా 2లో

## 2024లో సెలవులు ఖరారు సర్కారు జీవో జారీ

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు


2024 సంవత్సరానికిగాను సాధారణ, ఐచ్ఛిక సెలవుల జాబితాను మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ జాబితాలో 27 సాధారణ సెలవులు ఉండగా, మరో 25 ఆప్షనల్(ఐచ్ఛిక) సెలవులు ఉన్నాయి. కొత్త ఏడాదిలో జనవరి ఒకటో తేదీన సెలవు ప్రకటించిన సర్కారు, అందుకు బదులుగా ఫిబ్రవరి 10వ తేదీన రెండో శనివారాన్ని పనిదినంగా నిర్ణయించింది. ఈమేరకు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయ్యాయి. సాధారణ సెలవుల జాబితాలో జనవరి 1, జనవరి 14 (భోగి), జనవరి 15 (సంక్రాంతి), జనవరి 26 (రిపబ్లిక్ డే), మార్చి 8 (మహాశివరాత్రి), మార్చి 25 (హెూలీ), మార్చి

మిగతా 2లో

## దయచేసి ఆస్పత్రికి రావొద్దు..

**ప్రజలకు మాజీ సీఎం కేసీఆర్ విజ్ఞప్తి**

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



'నా మీద అభిమానంతో నన్ను చూసేందుకు ఆస్పత్రికి రావొద్దు.. తద్వారా నాతోపాటు వందలాది పేషెంట్లకు ఇబ్బంది కలిగించొద్దు దయచేసి సహకరించండి అని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కోలుకుని త్వరలోనే అందరి మధ్యకు వస్తానని ఆయన తెలిపారు. ఇన్ఫెక్షన్లు సోకుతాయనే కారణంతో డాక్టర్లు తనను బయటకు పంపటం లేదనీ, అందువల్ల తనకోసం ఎవరూ ఆస్పత్రి వద్దకు రావద్దని పేర్కొంటూ మంగళవారం ఆయన ఒక వీడియోను విడుదల చేశారు. హైదరాబాద్ సోమాజీగూడలోని యశోద ఆస్పత్రిలో ఆయన చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. తాను ఇప్పుడిప్పుడే

మిగతా 2లో

## 18న హైదరాబాద్‌కు రాష్ట్రపతి

- శీతాకాల విడిదికి రానున్న ద్రౌపది ముర్ము
- జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్
- శీతాకాల విడిది ఏర్పాట్లపై సమీక్ష

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది కోసం ఈనెల 18వ తేదీన హైదరాబాద్ రానున్న మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు వారికి అప్పగించిన



మిగతా 2లో

## అంజనీకుమార్‌పై సస్పెన్షన్ ఎత్తివేత

- సైబరాబాద్‌కు అవినాశ్ మహంతి
- రాచకొండకు సుధీర్‌బాబు
- కొత్త సీపీలుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- నార్కొటిక్ డ్రగ్స్ డైరెక్టర్‌గా శాండిల్య



రాష్ట్ర పోలీసు శాఖలో భారీ మార్పులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. ఒకపక్క, రాష్ట్ర మాజీ డీజీపీ అంజనీకుమార్‌పై ఈసీ సస్పెన్షన్ ఎత్తివేయగా, మరోవైపు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండలకు కొత్త పోలీసు కమిషనర్లను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రధానంగా హైదరాబాద్ పోలీసు శాఖ బాధ్యతలను అదనపు డీజీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డికి అప్పగించటం పోలీసుశాఖలో హల్‌చల్ సృష్టించింది. మరోవైపు, సైబరాబాద్ పోలీసు కమిషనర్‌గా అదే కమిషనరేట్‌లో జాయింట్ కమిషనర్‌గా ఉన్న అవినాశ్ మహంతిని నియమించిన సర్కార్.. హైదరాబాద్ ట్రాఫిక్ అదనపు కమిషనర్ సుధీర్‌బాబుకు రాచకొండ పగ్గాలను అప్పగించింది.

మిగతా 2లో

# టీఎస్పీఎస్సీ ప్రక్షాళనకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

ఉద్యోగ నియామకాలు, ఉద్యోగ ప్రవేశ పరీక్షలు సమర్థవంతంగా నిర్వహిస్తున్న యూపీఎస్సీతోపాటు ఇతర రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పనితీరును అధ్యయనం చేసి సవివరమైన నివేదిక సమర్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నియామకాలు, నోటిఫికేషన్లకు సంబంధించి మంగళవారం సచివాలయంలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... న్యూ ఢిల్లీలోని యూపీఎస్సీతో సహా పలు రాష్ట్రాలకు ఉన్నతాధికారుల బృందాన్ని పంపి అక్కడి నియామకాల ప్రక్రియపై అధ్యయనం చేసి నివేదిక రూపొందించి సమర్పించాలని ఆదేశించారు.

**నియామకాలపై కట్టు దిట్టమైన చర్యలు**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఉద్యోగ నియామకాలు అత్యంత పారదర్శకతతో చేపట్టేందుకు కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. టీఎస్పీఎస్సీ చైర్మన్, సభ్యుల నియామకాలకు సుప్రీంకోర్టు జారీ చేసిన గైడ్‌లైన్స్‌కు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా ఉండే విధంగా తగు మార్గ దర్శకాలను రూపొందించాలని సీఎం ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు అవసరమైన సాంకేతిక



పరిజ్ఞానాన్ని, కావాల్సిన సిబ్బందిని ఇతర సదుపాయాలను వెంటనే కల్పించాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

ఈ సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సీఎం కార్యదర్శి శేషాద్రి, డీజీపీ రవీగుప్తా, అడిషనల్ డీజీ సీవీ ఆనంద్, టీ.ఎస్.పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి అనితారామచంద్రన్, ఆర్థిక శాఖ కార్యదర్శి టీ.కె.శ్రీదేవి, సిట్ స్పెషల్ అధికారి శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

# నేపాల్‌పై భారత్ ఘన విజయం

(మొదటిపేజీ తరువాయి)

లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టును ఓపెనర్లు ఆదర్శ్, అర్షిన్ కులకర్ణి విజయతీరాలకు చేర్చారు. ఆదర్శ్ 13 బంతుల్లో 13 పరుగులతో అజేయంగా నిలవగా.. అర్షిన్ 30 బంతుల్లోనే 43 పరుగులు రాబట్టి భారత్ విజయాన్ని ఖరారు చేశాడు. ఇక ఈ గెలుపుతో భారత జట్టు సెమీస్ బెర్తును అనధికారికంగా ఖాయం చేసుకుంది. మరోవైపు.. గ్రూప్-'ఏ'లో భాగమైన పాకిస్తాన్ మంగళవారం అఫ్గనిస్తాన్‌తో పోటీపడుతోంది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ జట్టు 48 ఓవర్లలో 303 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ గెలిస్తే సెమీస్ చేరడం లాంఛనమే! దీంతో మరోసారి దాయాదులు భారత్- పాక్ మ్యాచ్ చూసే అవకాశం అభిమాను లకు దక్కుతుంది. దుబారు వేదికగా జరుగు తున్న ఈ మెగా ఈవెంట్లో గ్రూప్-'ఏ'లో ఉన్న భారత్ తొలుత అఫ్గని స్తాన్ తో తలపడింది. ఈ మ్యాచ్‌లో అఫ్గన్‌ను ఏడు వికెట్ల తేడాతో ఓడించిన ఉదరు సహారన్ సేన.. రెండో మ్యాచ్‌లో మాత్రం ఘోర పరాభవాన్ని మూటగట్టుకుంది. చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్ చేతిలో ఎనిమిది వికెట్ల తేడాతో ఓడిపోయింది. దీంతో సెమీస్ చేరాలంటే.. లీగ్ దశలో తమ ఆఖరి మ్యాచ్లో తప్పక గెలవాల్సిన స్థితిలో నిలిచింది.

# కదులుతున్న రైలులోనే మహిళపై అత్యాచారం

## మధ్యప్రదేశ్‌లో దారుణం

భోపాల్ - ప్రభాత సూర్యుడు: కదులుతున్న రైలులో మహిళపై అత్యాచారానికి పాల్పడిన దారుణ ఘటన మధ్యప్రదేశ్‌లో జరిగింది. సత్నా జిల్లా ఉంచెరా వెళ్లేందుకు కట్ని రైల్వే స్టేషన్‌లో 30 ఏళ్ల మహిళ ఒక ప్యాసింజర్ రైలు ఎక్కింది. ఆ రైలు పట్కారియా స్టేషన్‌లో నిలిచిపోయింది. దీంతో వాష్‌రూమ్ అవసరాల కోసం ఆమె అదే స్టేషన్‌లో వేరొక ఫ్లాట్‌ఫామ్‌పై ఆగివున్న ఒక స్పెషల్ ట్రైయిన్‌లోని ఎసి కంపార్ట్‌మెంట్‌లో ప్రవేశించింది. ఆమెను వెంబడిస్తూ ఉత్తర ప్రదేశ్‌కు చెందిన కమలేష్ కుష్వాహ ఆ కంపార్ట్‌మెంట్ డోర్ లాక్ చేశాడు. ఆ కంపార్ట్‌మెంట్ అంతా ఖాళీగా ఉంది. ఆ రైలు కదలడం ప్రారంభించగానే మహిళను కొట్టి, చిత్రహింసలకు గురిచేశాడు. చంపేస్తానని బెదిరించి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ రైలు సత్నా స్టేషన్‌కు చేరుకోగానే బాధిత మహిళ కిందకు దిగి ఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్‌కు తనపై జరిగిన అత్యాచార విషయాన్ని తెలిపింది. సిబ్బంది కోచ్ వద్దకు వచ్చేసరికి రైలు బయలుదేరిపోయింది. ఆర్‌పిఎఫ్ సిబ్బంది రావడం చూసిన కమలేష్ కోచ్ తలుపులకు తాళం వేసి అందులో దాకున్నాడు. స్టేషన్ మాస్టర్ తరువాతి స్టేషన్ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఆర్‌పిఎఫ్ సిబ్బంది కూడా రోడ్డు మార్గంలో బయలుదేరి వెళ్లారు. రైలు రేవా స్టేషన్‌కు చేరుకున్న తరువాత అక్కడి మెకానిక్ బృందం సహాయంతో తలుపుల్ని తెరిచారు. మూడు గంటలపాటు దాక్కున్న కమలేష్‌ను ఎట్టకేలకు పోలీసులు అరెస్టు చేశారు.

# 2024లో సెలవులు ఖరారు సర్కారు జీవో జారీ

(మొదటిపేజీ తరువాయి)

29 (గుడ్ ఫ్రైడే), ఏప్రిల్ 5 (బాబూ జగ్జీవన్‌రాం జయంతి), ఏప్రిల్ 9 (ఉగాది) , ఏప్రిల్ 11, 12 (రంజాన్), ఏప్రిల్ 14 (అంబేద్కర్ జయంతి), ఏప్రిల్ 17 (శ్రీరామనవమి), జూన్ 17 (బక్రీద్), జూలై 17 (మొహర్రం), జూలై 29 (బోనాలు), ఆగస్ట 15 (ఇండిపెండెన్స్ డే), 26 (శ్రీకష్ణాష్టమి), సెప్టెంబర్ 7 (వినాయక చవితి), సెప్టెంబర్ 16 (ఈద్ మిలాద్ ఉన్ నబీ), అక్టోబర్ 2 (గాంధీ జయంతి), అక్టోబర్ 12, 13 (విజయదశమి), అక్టోబర్ 24 (దీపావళి), నవంబర్ 25 (గురునానక్ జయంతి), డిసెంబర్ 25, 26 (క్రిస్మస్)గా నిర్ణయిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జీవో నెంబరు 1633ను విడుదల చేశారు. ఈమేరకు అన్ని ప్రభుత్వ శాఖలకు సమాచారం పంపారు.

# 18న హైదరాబాద్‌కు రాష్ట్రపతి

(మొదటిపేజీ తరువాయి)

బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. రాష్ట్రపతి రాక నేపథ్యంలో డీసీపీ శబరీష్ , అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డితో కలిసి జిల్లాలోని ఆయా శాఖల అధికారులతో మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ముందస్తు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రపతి ప్రత్యేక విమానంలో జిల్లాలోని హకీంపేట ఎయిర్‌పోర్టుకు ముందుగా చేరుకుని, అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా బొల్లారం వెళ్తారని అధికారులకు వివరించారు. ఈ నేపథ్యంలో హకీంపేట ఎయిర్ పోర్టులో రాష్ట్రపతి రాక సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

# దయచేసి ఆస్పత్రికి రావొద్దు..

(మొదటిపేజీ తరువాయి)

కోలుకుంటున్నాననీ, త్వరలో సాధారణ స్థితికి చేరుకుంటానని కేసీఆర్ ఈ సందర్భంగా తెలిపారు. అప్పటిదాకా సంయమనం పాటించి దవాఖానా వద్దకు రావొద్దంటూ సూచించారు. ప్రజలకు కృతజ్ఞత తెలుపుతూ గద్గద స్వరంతో చేతులు జోడించి మొక్కారు. 'నన్ను చూడటానికి వస్తున్న మీరూ ఇబ్బంది పడొద్దు.. ఆస్పత్రిలో ఉన్న పేషెంట్లూ ఇబ్బంది పడొద్దు అని సూచించారు. మరోవైపు కేసీఆర్‌కు పరామర్శలు కొనసాగుతున్నాయి. రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళి సై సౌందర రాజన్ మంగళవారం యశోదా ఆస్పత్రికి వెళ్లారు. మాజీ సీఎంను పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మేఘాలయ సీఎం కోన్రాడ్ సంగ్మా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఫోన్ చేసి, కేసీఆర్ ఆరోగ్యం గురించి వాకబు చేశారు. యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ కూడా మరోసారి కేటీఆర్‌కు ఫోన్ చేసి, కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# పార్లమెంట్‌లో సీఈసీ, ఈసీ నియామక బిల్లు

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడిన తరువాత బిల్లు మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది. కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ మాట్లాడుతూ ఈ బిల్లు సుప్రీంకోర్టు తీర్పునకు వ్యతిరేకం కాదని, ఇది అత్యున్నత న్యాయస్థానం అందించిన సూచనలపై ఆధారపడి ఉందని అన్నారు.

**బిల్లులో ఏముంది?**

ప్రధానమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కేంద్ర మంత్రితో కూడిన కమిటీ ఎన్నికల కమిషనర్లను నిర్ణయించాలని బిల్లు నిర్దేశించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్థానంలో కేంద్ర మంత్రిని పెట్టారు. ప్రధాన ఎన్నికల కమిషనర్, కమిషనర్‌లకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులతో సమానమైన జీతం, ప్రయోజనాలు లభిస్తాయని ప్రభుత్వం బిల్లులో సవరణ తెచ్చింది. తొలిసారిగా ప్రవేశపెట్టిన బిల్లులో కేబినెట్ సెక్రటరీకి సమానంగా జీతం ఇవ్వాలని నిబంధన పెట్టారు. ఇది ఎన్నికల కమిషనర్ల స్థాయిని తగ్గించినట్లేనన్న విమర్శలు తలెత్తినప్పుడు ప్రభుత్వమే సుప్రీంకోర్టు న్యాయమూర్తికి జీతం చెల్లించేలా సవరణ తీసుకొచ్చింది.

ప్రధాన ఎన్నికల కమిషనర్, కమిషనర్లు తమ విధులను నిర్వర్తిస్తున్నప్పుడు అన్ని క్రిమినల్ , సివిల్ దావాల నుంచి రక్షణను కూడా బిల్లు అందిస్తుంది. జాబితాను సిద్ధం చేయాల్సిన సెర్చ్ కమిటీని కూడా మార్చారు. మొదటి ప్రతిపాదిత బిల్లులో క్యాబినెట్ కార్యదర్శి, మరో ఇద్దరు సీనియర్ అధికారులతో కూడిన సెర్చ్ కమిటీ ఎన్నికల కమిషనర్ పదవికి పరిగణించదగిన వారి జాబితాను సిద్ధం చేయాల్సి ఉంది. సెర్చ్ కమిటీ ఐదుగురిని సిఫారసు చేయవచ్చు. అయితే క్యాబినెట్ సెక్రెటరీ స్థానంలో న్యాయశాఖ మంత్రిని సెర్చ్ కమిటీకి అధిపతిగా నియమిస్తూ ప్రభుత్వం సవరణ తీసుకొచ్చింది.

**బిల్లుపై ప్రతిపక్షాల చర్చ..**

కాంగ్రెస్ ఎంపీ ఐమీ యాజ్నిక్ మాట్లాడుతూ ఎన్నికల సంఘంపై ఎవరిది అధికారమని సూటిగా ప్రశ్నించారు. ఈ బిల్లు మన ప్రజాస్వామ్య పునాదిని కదిలించేలా ఉందని టీఎంసీ ఎంపీ జవహర్ సిర్కార్ అన్నారు. "ప్రజాస్వామ్యం స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలపై ఆధారపడి ఉంది" అని అన్నారు. బిల్లులోని క్లాజ్ 8 మరింత ప్రమాదకరమని అన్నారు. "(ఇది) ఎవరినైనా చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఎలక్షన్ కమిషనర్‌లుగా నియమించవచ్చని చెబుతోంది. మీరు ప్రమాదకరమైన దృష్టాంతాన్ని తెరుస్తు న్నారు!" అంటూ మోడీ సర్కార్ పై విమర్శలు గుప్పించారు. ఈ బిల్లు రిగ్గింగ్‌ను చట్టబద్ధం చేయడానికి దారి తీస్తుందని అన్నారు.

సుప్రీంకోర్టు నిర్ణయాలను బీజేపీ ప్రభుత్వం గౌరవించడం లేదని అని ఆప్ ఎంపి రాఘవ్ చద్దా ఆరోపించారు. "ఈ బిల్లు దేశంలో మిగిలి ఉన్న కొన్ని స్వతంత్ర సంస్థల్లో ఒకటైన ఎన్నికల కమిషన్‌ను నాశనం చేస్తుంది. తద్వారా దేశం నుంచి స్వేచ్ఛాయుతమైన, నిష్పాక్షికమైన ఎన్నికలను తరిమికొడుతుంది" అని చద్దా అన్నారు. ఈ బిల్లు , భారత ప్రధాన న్యాయమూర్తిని అగౌరవపరిచేదిగా ఉందని కూడా పేర్కొన్నారు.

**లోక్‌సభలో రెండు బిల్లులు ఆమోదం**

కేంద్ర పాలిత ప్రాంతాలు జమ్మూ కాశ్మీర్, పుదుచ్చేరి అసెంబ్లీలలో మహిళా రిజర్వేషన్‌ను లోక్‌సభ ఆమోదించింది. లోక్‌సభ కేంద్రపాలిత ప్రాంతాల (సవరణ) బిల్లు, జమ్మూ కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ (రెండవ సవరణ) బిల్లుని మూజువాణి ఓటుతో ఆమోదించింది. అలాగే 2023-2024కి మొదటి బ్యాచ్ గ్రాంట్స్ కోసం అనుబంధ డిమాండ్లను కూడా లోక్‌సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది. అదేవిధంగా, కన్సాలిడేటెడ్ ఫండ్ నుండి నిర్దిష్ట మొత్తాల చెల్లింపులు, 2020-2021కి అదనపు గ్రాంట్ల డిమాండ్‌లను ముజువాణి ఓటుతో లోక్‌సభ ఆమోదించింది.

లోక్‌సభలో మూడు క్రిమినల్ చట్టాల సవరణ బిల్లులు మూడు క్రిమినల్ లా బిల్లులను మార్పులు చేసిన తరువాత మంగళవారం తిరిగి లోక్‌సభలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా సవరణ బిల్లుల్ని ప్రవేశపెట్టారు. ఆగస్టులో లోక్‌సభలో ప్రవేశపెట్టిన మూడు కొత్త క్రిమినల్ లా బిల్లులను ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ బిల్లులు ఆగస్టు 18న హెూం వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పరిశీలనకు పంపారు. పార్లమెంటరీ ప్యానెల్ చేసిన సిఫారసులలో కొన్నింటిని చేర్చడం కోసం ఇప్పుడు బిల్లులను ఉపసంహరించుకున్నట్టు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సభకు తెలిపారు. అయితే పునర్నిర్మించిన బిల్లులను మంగళవారం ప్రవేశపెట్టారు.

ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ), ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ (ఐఈఎ), క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సీఆర్పీసీ)లను మార్చుతూ భారతీయ న్యాయ సంహిత

# బీజేపీకి చరిత్ర తెలియదు

(మొదటిపేజీ తరువాయి)

నుంచి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే బీజేపీ ఇలాంటి ఆరోపణలు చేస్తోందని అన్నారు. "ప్రాథమిక సమస్య కుల ప్రాతిపదికన జనాభా గణన, నిరుద్యోగం, దేశంలోని ధనమంతా ఎవరి చేతుల్లో ఉంది? వీటిపై చర్చించేందుకు బీజేపీ భయపడుతోంది. అందుకే వీటి నుంచి పారిపోతోంది. మేము ఈ సమస్యను ముందుకు తీసుకెళ్తున్నాం" అని రాహుల్ స్పష్టం చేశారు. దేశంలోని ప్రధాన సమస్యల నుంచి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే బీజేపీ నెహ్రూపై ఆరోపణలు చేస్తుందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. పార్లమెంట్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు "పండిత్ నెహ్రూజీ తన జీవితాన్ని ఈ దేశానికి అంకితమిచ్చారు. దేశ ప్రజల కోసం ఏండ్ల తరబడి జైల్లో ఉన్నారు. "పేదలకు దక్కాల్సినవి దక్కుతాయి. ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ సీఎం అభ్యర్థి కూడా ఓబీసీనే. వారు కూడా ఓబీసీ సీఎం అని ప్రకటించారు. అయితే వారిలో ఎంత శాతం మంది నిర్మాణంలో ఉన్నారనేది ప్రశ్న? పీఎం మోడీ ఓబీసీ కేటగిరీ. అయితే 90 మందితో ప్రభుత్వం నడుస్తోంది. ముగ్గురు మాత్రమే ఓబీసీకి చెందినవారు. వారి కార్యాలయాలు మూలన ఉన్నాయి. నా ప్రశ్న సంస్థాగత వ్యవస్థలో ఓబీసీలు, దళితులు, గిరిజనుల భాగస్వామ్యం గురించి. వారు ఈ సమస్య నుంచి దేశప్రజల దృష్టి మరల్చడానికి జవహర్‌లాల్ నెహ్రూ, ఇతరుల గురించి మాట్లాడుతున్నారు" అని అన్నారు.

# అంజనీకుమార్‌పై సస్పెన్షన్ ఎత్తివేత

(మొదటిపేజీ తరువాయి)

కాగా, హైదరాబాద్ ప్రస్తుత కమిషనర్ సందీప్ శాండిల్యకు నార్కొటిక్ కంట్రోల్ బ్యూరో డైరెక్టర్‌గా నియమించి, రాచకొండ, సైబరాబాద్ ప్రస్తుత కమిషనర్లు డి.ఎస్ చౌహాన్, స్టీఫెన్ రవీంద్రలను డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. ఐపీఎస్, రాజకీయ వర్గాల్లో చర్చ. 1994 బ్యాచ్‌కు చెందిన శ్రీనివాస్‌రెడ్డికి అత్యంత కీలకమైన హైదరాబాద్ కమిషనర్ బాధ్యతలను అప్పగించటం ఐపీఎస్, రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీసింది. అత్యంత నిజాయితీపరుడు, ముక్కుసూటిగా వ్యవహరించే పోలీసు అధికారిగా పేరు పొందిన శ్రీనివాస్‌రెడ్డిని కొంతకాలం మాత్రమే లా అండ్ ఆర్డర్ పోస్టింగ్‌లలో గత ప్రభుత్వాలు కొనసాగించాయి. ఎలాంటి పైరవీలు, రాజకీయ ఒత్తిళ్లు, సిఫారసులకు తలొగ్గకుండా చట్టపరిధిలోనే వ్యవహరించటానికి మొగ్గు చూపే శ్రీనివాస్‌రెడ్డికి కీలకమైన శాంతిభద్రతల పోస్టులను అప్పగించటానికి గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా సాహసించేవారు కాదనే అభిప్రాయం ఉన్నది. అయితే, అందరి ఆలోచనలు తలకిందులు చేస్తూ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. శ్రీనివాస్‌రెడ్డికి సీపీ బాధ్యతలను అప్పగించటాన్ని పలువురు పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.

రాష్ట్రంలో మరో కీలకమైన కమిషనర్ పోస్టు సైబరాబాద్ పగ్గాలను సైతం నిజాయితీపరుడు, సమర్థవంతమైన ఐపీఎస్ అధికారిగా పేరు పొందిన అవినాశ్ మహంతికి అప్పగించి పోలీసు వర్గాల్లో ప్లస్ మార్కులనే ప్రభుత్వం కొట్టేసింది. గతంలో రాష్ట్ర డీజీపీగా పని చేసి దేశంలోనే నిజాయితీపరులైన ఐపీఎస్ అధికారులలో ఒకడిగా పేరు పొందిన ఎ.కె మహంతి కుమారుడు అవినాశ్ మహంతి. రాష్ట్రంలో మాదక పదార్థాలను కఠినంగా అణచివేయడానికి ఉద్దేశించిన నార్కొటిక్ బ్యూరో డైరెక్టర్‌గా మరో సిన్సియర్ ఐపీఎస్ అధికారి సందీప్ శాండిల్యను నియమించటం కూడా మంచి చర్యల్లో ఒకటిగా పోలీసు వర్గాలు భావిస్తున్నాయి.

**అంజనీకుమార్, సి.వి ఆనంద్ పోస్టింగ్‌లపై ఉత్కంఠ**

ఎన్నికల ఫలితాల వెల్లడి సందర్భంగా ఈనెల 3న కోడ్ ఉల్లంఘించారనే ఆరోపణలపై సస్పెన్షన్‌కు గురైన డీజీపీ అంజనీకుమార్‌ను తిరిగి విధుల్లోకి తీసుకోవటంతో ఆయనకు కొత్త సర్కారు ఎలాంటి బాధ్యతలను అప్పగిస్తుందోనన్న ఆసక్తి నెలకొన్నది. డీజీపీగా రవిగుప్తాను ఎన్నికల కమిషన్ నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో డీజీపీ హెూదాలో రాష్ట్రంలో ఏసీబీ డీజీ, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ పోస్టులు మాత్రమే మిగిలాయి. అయితే, అంజనీకుమార్‌తో పాటు ఎన్నికల సమయంలో నగర పోలీసు కమిషనర్ పదవి నుంచి తప్పించబడిన డీజీపీ స్థాయి అధికారి సి.వి ఆనంద్ సైతం పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్నారు. వీరిద్దరికి ఏ పోస్టింగ్ దక్కుతుందోననే ఉత్కంఠ ఐపీఎస్ వర్గాల్లో నెలకొన్నది.

ప్రస్తుత డీజీపీ రవి గుప్తాను ఎన్నికల కమిషన్ నియమించినప్పటికీ వివాదరహితుడు, తన పని తాను చేసుకుపోయే అధికారిగా పేరుపొందిన రవి గుప్తాను ఆ పోస్టు నుంచి ప్రభుత్వం తప్పించకపోవచ్చనే అభిప్రాయం అధికారిక వర్గాల నుంచి వినిపిస్తున్నది. అదే సమయంలో ఏపీ క్యాడర్‌కు చెందిన అంజనీకుమార్ అంశం రాష్ట్ర హైకోర్టు పరిశీలనలో ఉండటం కూడా గమనార్హం.

# రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మ

## మూడో రాష్ట్రంలోనూ తెరపైకి కొత్త మొఖం

జైపూర్- ప్రభాత సూర్యుడు: రాజస్థాన్ ఎన్నికలై వారం రోజులయ్యాక..ముఖ్యమంత్రిని బీజేపీ ప్రకటించింది. ఈసారి బ్రాహ్మణ వర్గానికి చెందిన నేతపై విశ్వాసం వ్యక్తం చేస్తూ, భజన్ లాల్ శర్మను ఆ రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిని చేసింది. భరత్‌పూర్ నివాసి భజన్ లాల్ శర్మ చాలా కాలంగా బీజేపీలో పనిచేస్తున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నాలుగుసార్లు పనిచేశారు. పార్టీలోలో కీలక పాత్ర పోషించినందుకు ఆయనకు ముఖ్యమంత్రి పదవిని బహుమతిగా ఇచ్చారని ఆయన సన్నిహితులు అంటున్నారు.ఇటీవల జరిగిన ఎన్నికల్లో జైపూర్‌లోని సంగనేర్ వంటి సురక్షితమైన స్థానం నుంచి బీజేపీ మొదటిసారిగా భజన్ లాల్ శర్మను బరిలోకి దింపింది. సిట్టింగ్ ఎమ్మెల్యే అశోక్ లాహూటీకి టిక్కెట్ ఇవ్వకుండా, భజన్‌లాల్ శర్మను అభ్యర్థిగా నిలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పుష్పేంద్ర భరద్వాజ్‌పై 48081 ఓట్ల తేడాతో విజయం సాధించారు. భజన్ లాల్ శర్మ రాజస్థాన్ విశ్వవిద్యాలయం నుంచి 1993లో పోస్ట్ గ్రాడ్యుయేట్ (ఎం.ఏ పాలిటిక్స్) చేశారు.

**పెండింగ్‌లో రెండు కేసులు**

భజన్‌లాల్ శర్మపై ఐపీసీ సెక్షన్ల కింద రెండు కేసులు కూడా పెండింగ్‌లో ఉన్నాయి. భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 353 కింద కేసు నమోదై ఉన్నాయి. (ప్రభుత్వ ఉద్యోగి విధిని నిర్వర్తించకుండా నిరోధించడానికి దాడి లేదా క్రిమినల్ శక్తులకు సంబంధించినది). రెండవ కేసు భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 149 కింద నమోదై ఉన్నది.



# సీరియల్ కిల్లర్ అరెస్ట్

**- గుప్తనిధుల పేరుతో 11మంది హత్య**

**- గద్వాల జోన్ డీఐజీ ఎల్ ఎస్.చౌహాన్ వెల్లడి**



కందనూలు - ప్రభాతసూర్యుడు : సీరియల్ కిల్లర్ ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. మూఢనమ్మకాలు, బాణామతి, గుప్తనిధుల పేరుతో అమాయకులను నమ్మించి అత్యంత కర్కశంగా 11పైగా హత్యలు చేసిన నిందితున్ని అరెస్టు చేశారు. అతన్ని మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో మీడియా ముందు ప్రవేశపెట్టారు ఈ సందర్భంగా గద్వాల జోన్ డీఐజీ ఎల్ఎస్.చౌహాన్ కేసు వివరాలు వెల్లడించారు. నాగర్‌కర్నూల్‌లోని ఇంద్రానగర్ కాలనీకి చెందిన రామటి సత్యనారాయణ యాదవ్ తనకు మంత్రశక్తులు వచ్చని.. గుప్తనిధులు వెలికి తీస్తానని ప్రజలను నమ్మించాడు. వారి నుంచి డబ్బు తీసుకోవడంతోపాటు స్థలాలు రాయించుకునేవాడు. ఆ తర్వాత పూజలు చేయాలంటూ నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లి తీర్థం పేరుతో నోట్లో యాసిడ్ పోసి 11 మందిని కిరాతకంగా హత్య చేశాడు. వనపర్తి, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి, కర్నాటకలోని బలగనూరు, ఏపీలోని అనంతపురంలో ఈ హత్యలు చేశాడు. పోలీసుల కండ్లుగప్పి తప్పించుకు తిరుగుతున్నాడు. అయితే, వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి వెంకటేశ్ హైదరాబాద్‌లోని బొల్లారంలో నివసించేవారు. నవంబర్‌లో ఆయన నగర శివారులో హత్యకు గురయ్యాడు. వెంకటేశ్ కుటుంబ సభ్యులతో నిందితునికి కొంతకాలంగా పరిచయం ఉండటంలో.. అతనిపైనే అనుమానం వచ్చి అదే నెల 26న నాగర్‌కర్నూల్ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంకటేశ్ వద్ద డబ్బులు తీసుకున్న అనంతరం క్షుద్రపూజల పేరుతో నిందితుడు నగర శివారుకు తీసుకెళ్లి హత్య చేసినట్టు పోలీసులు గుర్తించారు. దీని ఆధారంగా విచారణ చేయగా.. అదే తరహాలో అనేక మందిని చంపినట్టు వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలో నిఘా పెట్టి నిందితున్ని అరెస్టు చేశారు. కారు, మొబైల్ ఫోన్లు, సిమ్‌కార్డులు, విష పదార్థాలు, ఎలక్ట్రికల్ డిటోనేటర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అతని ఆస్తులపైనా దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ప్రాంత ప్రజలు మూఢనమ్మకాలను నమ్ముతున్నారని, అందుకే ఇలాంటి మోసగాళ్ల చేతిలో చిక్కుతున్నారని డీఐజీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కేసును ఛేదించిన జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్, ప్రత్యేక శ్రద్ధ వహించిన డీఎస్పీ మోహన్ కుమార్, సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్ఐ మహేందర్‌ను అభినందించారు.

# సీతక్కా..మీరైనా సమస్యల్ని పరిష్కరించండి

**మంత్రికి ఐకేపీ వీఓఏల వినతి**



హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :
గత ప్రభుత్వం పదేండ్లు వెట్టిచాకిరీ చేయించుకుని సమస్యల పరిష్కారంపై నిర్లక్ష్యంగా వ్యవహరించింది. సీతక్కా..మీరైనా మా సమస్యల్ని పరిష్కరించండి' అని మంత్రి దనసరి అనుసూయ(సీతక్క)కు ఐకేపీ వీఓఏలు విన్నవించారు. మంగళవారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో సీతక్కకు తెలంగాణ ఐకేపీ వీఓఏ సంఘం(సీఐటీయూ) నేతలు వినతిపత్రం అందజేశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్వీ.రమ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నగేశ్, యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు ముస్తఫా, లక్ష్మారెడ్డి, సులోచన తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మంత్రి సీతక్క దృష్టికి పలు సమస్యల్ని తీసుకెళ్లారు. తాము 20 ఏండ్ల నుంచి సెర్ఫ్ సంస్థలో వీఓఏలుగా పనిచేస్తున్నామనీ, గ్రామాల్లో మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి వారికి తోడ్పాటునందిస్తున్నామని చెప్పారు. సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో తాము కీలకపాత్ర పోషిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లుగా తమతో వెట్టి చాకిరి చేయించుకుని సమస్యల్ని పరిష్కరించలేదన్నారు. తమ సమస్యల గురించి తెలిసిన మీరు పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందని చెప్పారు. వీఓఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి కనీసవేతనంతో ఉద్యోగ భద్రత కల్పించాలనీ, రూ.10 లక్షల ఆరోగ్యబీమా కల్పించాలని కోరారు.

# మనకు పోరాటాలు కొత్త కాదు.. భవిష్యత్ మనదే

**- కృతజ్ఞతా సభల్లో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు**



సంగారెడ్డి - ప్రభాతసూర్యుడు : ఒకప్పుడు అధికారం ఉన్నదని పొంగి పోలేదు.. నేడు ప్రతిపక్షంలో ఉన్నామని కుంగిపోవట్లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మనకు పోరాటాలు కొత్తేమీ కాదని, భవిష్యత్ మనదేనని, ఎవరూ అధైర్య పడొద్దని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు ధైర్యాన్నిచ్చారు. సంగారెడ్డి, జహీరాబాద్‌ల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మం గళవారం నిర్వహించిన కృతజ్ఞతా సభలకు హరీశ్‌రావు హాజరై మాట్లాడారు. సంగారెడ్డిలో టికెట్ ఆశించిన పట్నం మాణిక్యం.. పార్టీ నిర్ణయాలను గౌరవిస్తూ తనకు టికెట్ దక్కనప్పటికీ.. చింతా ప్రభాకర్ గెలుపే తన గెలుపులాగా కృషి చేశారని కొని యాడారు. కార్యకర్తల గురించి ఎంత చెప్పినా తక్కువేనని.. సంగారెడ్డి, జహీరాబాద్‌లలో అద్భుతమైన గెలుపును అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధికారంలో లేదని బాధపడొద్దని.. ఏ సమస్య వచ్చినా తనకు ఫోన్ చేయాలని.. గంటలో వారి ముందు ఉంటానని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో అందరికీ అండగా నిలబడతానని హామీ ఇచ్చారు. కాగా అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం రెండు శాతం ఓట్ల తేడాతో మాత్రమే ఓడిపోయామని.. ఎవ్వరూ అధైర్యపడొద్దని చెప్పారు. అధికార పక్షమైనా, ప్రతిపక్షమైనా బీఆర్ఎస్ మాత్రం ప్రజల పక్షమే అని అన్నారు. 60 ఏండ్లలో జరగని అభివృద్ధిని.. కేసీఆర్ సారథ్యంలో పదేండ్లలో చేసి చూపించామని చెప్పారు. దమ్మున్న నాయకుడు కేసీఆర్ ఉండగా.. మనకు ఇబ్బందేమీ లేదంటూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ ఎన్నో విజయాలను సాధించిందని.. అయితే మనకంటే మంచిగా అభివృద్ధి చేస్తారని నమ్మి కాంగ్రెసోళ్లకు ప్రజలు అధికారం కట్టబెట్టారన్నారు. అంతేకాకుండా ఇందులో కొంత అసత్య ప్రచారం కూడా పైచేయి సాధించిందన్నారు. ఏది ఏమైనా కొత్త ప్రభుత్వానికి ఓ ఏడాది పాటు సమయం ఇద్దామని.. అప్పటికీ వాళ్లు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. తన ఊపిరి ఉన్నంత వరకు ప్రజా సేవలోనే ఉంటానన్నారు. సంగారెడ్డి గడ్డపై గులాబీ జెండా గెలుపు హరీశ్‌రావుకే అంకితం ఇస్తున్నట్టు చెప్పారు.

# రైతుకు దన్నుగా నిలవాలి

**- వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు**

హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు : రైతాంగానికి దన్నుగా ఉండేలా వ్యవసాయ, ఉద్యాన, మార్కెటింగ్ శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆయా శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని వ్యవసాయశాఖ కార్యదర్శి కార్యాలయంలో ఆ శాఖల ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో వ్యవసాయ, ఉద్యాన, మార్కెటింగ్ శాఖల పని తీరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారన్నారు. ఈ రంగంలో అనేక సంస్కరణలు చేపట్టేందుకు ప్రభుత్వాలు కృషి చేస్తోందని తెలిపారు. ఆ శాఖల పూర్తి సమాచారంతో ప్రత్యేక నివేదిక సిద్ధం చేయాలనీ ఉన్నతాధికారుల సమావేశం నిర్వహించాలని సూచించారు. ఉద్యానశాఖకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న భూముల వివరాలు సమర్పించాలన్నారు. వ్యవసాయ పరిధిలోని అన్ని కార్పొరేషన్ల ఉన్నతాధి ఓకారులతో సచివాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో అన్ని అంశాలపై చర్చిద్దామన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధి పనుల కోసం స్థానికంగా ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖల సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలోని 197 మార్కెట్ యార్డుల స్థితిగతులు, వాటి పనితీరు, ప్రస్తుత పరిస్థితులపై సమగ్ర వివరాలు అందించాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ మార్కె టింగ్ శాఖల్లో సాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై వీడియో రూపంలో సమగ్ర నివే దిక అందిం చాలని సూచిం చారు. ఇప్పటికే మంజూరైన పనులు, మొదలు కాని పనుల వివరాలు జత చేయాలని ఆదేశించారు. ఇతర రాష్ట్రాలతో పోల్చి మన రాష్ట్రంలో మార్కెటింగ్ సమస్యలు, క్రయవిక్రయాలు, ధరలు తదితర అంశాలపై పూర్తి



వివరాలు సమర్పించాలని కోరారు. ఆరుగాలం కష్టపడి రైతు పండించిన పంటల ఉత్పత్తులను అమ్ముకునే మార్కెట్ యార్డులను వారికి దన్నుగా ఉండేలా తీర్దిదిద్దాలని సూచించారు. మార్కెట్ యార్డుల్లో సమస్యల్ని ఎప్పటికప్పుడు మార్కెటింగ్ అధికారులు పర్యవేక్షించాలని..ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. వర్షాలు, ఇతర ఇబ్బందులతో ఎక్కాడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. రాష్ట్రంలోని అన్ని మార్కెట్ యార్డుల్ని ఆధునిక హంగులతో తీర్చిదిద్దేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇందుకోసం ఇతర రాష్ట్రాల్లో గొప్పగా పనితీరు కనబరుస్తున్న మార్కెట్లను మోడల్‌గా తీసుకుని ఇక్కడ ఒకటి రెండు మార్కెట్ యార్డుల్ని తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలన్నారు. మార్కెటింగ్ శాఖలో ఎవరైనా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అలాంటి వారి వివరాలు ఎప్పటికప్పుడు అందించేలా ఉన్నతాధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని అన్ని మార్కెట్ యార్డుల కార్యదర్శులతో త్వరలోనే టెలీ కాన్ఫరెన్స్ నిర్వహిస్తాన్నారు. రైతుల పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు వచ్చేలా మార్కెట్లు బాధ్యతతో పనిచేసేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రైతులు నష్టాలు మూటగట్టుకోకుండా, యార్డుల్లో పంట ఉత్పత్తులకు నష్టం వాటిల్లకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల సరఫరాలో ప్రయివేటు కంపెనీల దందాను పూర్తిగా అరికట్టాలని సూచించారు. రాష్ట్రంలో ఎక్కడా ఎరువుల కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. పామాయిల్ సాగుపై ఫోకస్ పామాయిల్ సాగులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో ఉంచ డమే ప్రభుత్వ లక్ష్యమని తుమ్మల ఈ సందర్భంగా చెప్పారు. ఆ వాటి వల్ల రైతులకు నష్టం లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులే తీసుకోవాలన్నారు. ఇందుకోసం ఇతర దేశాల్లో అనుసరిస్తున్న విధానాలపై అధ్యయనం చేసి ఇక్కడ అమలయ్యేలా చొరవ తీసుకోవాల్సిన అవసరముందని చెప్పారు. ఆయిల్ పామ్ విత్తన కేంద్రంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేలా ఉద్యానశాఖ పనితీరు ఉండాలని కోరారు. అశ్వారావుపేటలో 400 ఎకరాల్లో ఉన్న వ్యవసాయ కళాశాలను పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో వ్యవసాయసాఖ డిప్యూటీ సెక్రటరీ సత్యశారద, మార్కెటింగ్ ఎండీ లక్ష్మీభాయి, ఆయిల్ ఫెడ్ ఎండీ సుధాకర్ రెడ్డితోపాటు ఆయా శాఖలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయం మార్పు దిశగా అడుగులు

హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :
వ్యవసాయరంగంలో వినూత్న మార్పులకు బీజాలు పడుతున్నాయి. రైతులకు గట్టి మేలు తలపెట్టేలా పథకాలకు రూపకల్పన జరుగుతోంది. దశాబ్దకాలం తరువాత తెలంగాణ రాష్ట్రంలో తొలిసారి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. ఎన్నికల్లో రైతాంగానికి హామీలు ఇచ్చినట్టుగానే వాటిని అమలు చేసేందుకు అవసరమైన ప్రాథమిక ప్రణాళికల రూపకల్పనపై అధికార యంత్రాగం దృష్టి సారించింది. ముఖ్య మంత్రిగా పదవీబాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డి వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన వారే కావటంతో వ్యవసాయరంగం పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉన్నారు. అంతే కాకుండా కాంగ్రెస్‌పార్టీ పరంగా చేసిన వాగ్ధానాలు కూడా అధికంగా వ్యవసాయ రంగంతో ముడిపడినవే కావటంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవసాయరంగంపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ప్రతిపక్ష పార్టీలనుంచి, ప్రత్యేకించి ప్రధానప్రతిపక్ష పార్టీగాఉన్న బిఆర్ఎస్ పార్టీ నుంచి అపుడే డిమాండ్లు కూడా మొదలయ్యాయి. వ్యవసాయరంగానికి కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన వాగ్ధానం మేరకు రైతుబంధు పథకం నిధులు పెంచి ఎప్పటి నుంచి నిధులు జమ చేస్తున్నారో స్పష్టంగా ప్రకటించాలని, క్వింటాలుకు రూ.500బోనస్ అమలు చేయాలని బిఆర్ఎస్‌పార్టీకి చెందిన మాజీ మంత్రిహరీష్‌రావు శాసనసభ ఆవరణంలోనే కొత్త ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఓవ్యవసాయరంగంలో వినూత్న మార్పులకు బీజాలు పడుతున్నాయి. రైతులకు గట్టి మేలు తలపెట్టేలా పథకాలకు రూపకల్పన జరుగు తోంది. ముఖ్యమంత్రిగా పదవీబాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డి వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన వారే కావటంతో వ్యవసాయరంగం పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉన్నారు. అంతే కాకుండా కాంగ్రెస్‌పార్టీ పరంగా చేసిన వాగ్ధానాలు కూడా అధికంగా వ్యవసాయరంగంతో ముడిపడినవే కావటంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ప్రతిపక్ష పార్టీలనుంచి, ప్రత్యేకించి ప్రధానప్రతిపక్ష పార్టీగాఉన్న బిఆర్ఎస్ పార్టీ నుంచి అపుడే డిమాండ్లు కూడా మొదలయ్యాయి. కర్ణాటకలో కృషి భాగ్య, కర్నాటక రైతు సురక్ష, ముఖ్యమంత్రి రైతు విద్యానిధి, సాగు, పంటల ప్రోత్సాహక పథకం, మైక్రో ఇరిగేషన్, అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్,తదితర పథకాలు వాటి అమలు తీరును త్వరలోనే సమీక్షించే అవకాశాలు ఉన్నట్టు అధికారు వర్గాలు పేర్కొన్నా యి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయశాఖను నాగేశ్వరావుకు అప్పగించారు. తుమ్మల సీనియర్ నేత కావడం, గతంలో పలు శాఖలకు మంత్రిగా పనిచేసిన అనుభవం ఉండటంతో ఎంతో కీలకమైన వ్యవసాయశాఖను

## తెలంగాణ ఐజీగా ఎంపికైన శివధర్ రెడ్డికి శుభాకాంక్షలు

**- మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరు రమేష్**



ఇబ్రహీంపట్నం- ప్రభాత సూర్యుడు: ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పెద్ద తుండ్ల గ్రామానికి చెందిన బి.శివధర్ రెడ్డి తెలంగాణ నూతన ఇంటలిజెన్స్ చీఫ్(ఐజీ)గా ఎన్నికైనారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరు రమేష్, శివధర్ రెడ్డిని ఇంటలిజెన్స్ ఆఫీసులో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన పెద్ద తుండ్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఇబ్రహీం పట్నం - ప్రభాత సూర్యుడు : ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగా గెలుపొందిన మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఇబ్రహీంపట్నం మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరు రమేష్, పెద్ద తుండ్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ పెద్ద తుండ్ల గ్రామానికి అధిక నిధులు ఇచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడూరి పాండు, సత్తు శేషాంక్ రెడ్డి, దోమ సుదర్శన్, సత్తు నారాయణరెడ్డి, సామ గోపాల్ రెడ్డి, వై శశివర్ణం, పంబలి జంగయ్య, ఎడ్ల విష్ణువర్ధన్ రెడ్డి, సామ గోపాల్ రెడ్డి, కన్నా రెడ్డి, బండి వెంకటేష్, బోడ మహేందర్, బోడ మైసయ్య, దయ్యాల మైసయ్య, పంబలి పాండు, పంబలి ప్రభు, అచ్చన్న శివ, కోడూరి మహేష్, బత్తుల శ్రీను, బండ కిరణ్, దొడ్డి బీమా, బండి ప్రశాంత్, బోడలింగం, కే జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన హనుమకొండ జిల్లా కలెక్టర్



హుస్నాబాద్ రూరల్ - ప్రభాత సూర్యుడు : రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళవారం హుస్నాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. ఎమ్మె ల్యేగా గెలిచి నూతనంగా మంత్రి పదవి బాధ్యతలు స్వీకరించిన మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ డిప్యూటీ సీఎం



తిరుమల - ప్రభాత సూర్యుడు : తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం ఆయన కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారి సేవలో పాల్గొన్నారు. ఈవో ధర్మారెడ్డి ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం గర్భాలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం ఆలయం వెలుపల మీడియాతో భట్టి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు చారిత్రాత్మకమైన తీర్పుతో కాంగ్రెస్‌ను గెలిపించారన్నారు. తాను నిర్వర్తించే ఆర్థిక శాఖ, విద్యుత్ శాఖలో ఆర్థికలో ఉన్న అన్ని ఆటంకాలు అని తొలగిపోయి రాష్ట్ర అభివృద్ధికి శ్రీవారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించానని తెలిపారు. మంగళవారం 28న నిర్వహించే అఖిల భారతీయ కాంగ్రెస్ సమావేశంలో పలు సంక్షేమ పథకాలు ప్రారంభిస్తామన్నారు. కుటుంబానికి పనికి వచ్చే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ఆయన చెప్పారు.

# నా గెలుపు లక్షలాది మంది ఆకాంక్ష

**-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు**



ఖమ్మం - ప్రభాత సూర్యుడు: రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన లక్షలాది మంది ఉద్యమ పార్టీ తరపున తాను గెలవాలని కోరుకున్నారని, వారి ఆకాంక్షే కొత్తగూడెంలో తన గెలుపని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. కూనంనేని సాంబశివరావు గెలుపును పురస్కరించుకొని ఖమ్మంనగరంలో మంగళవారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంబీ గార్డెన్స్ లో ఆపార్టీ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన అభినందన సభలో కూనంనేని మాట్లాడారు. చట్టసభల్లో ప్రజా సమస్యలపై వారి గొంతుక వినిపిస్తానన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలన చూసిన తరువాత ఎలాగైనా ఈ దుర్మార్గపు పాలనను అంతం చేయాలని ప్రజలు భావించారని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ భావజాలం అధికంగా ఉన్న ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి ఏకపక్ష విజయం లభించిందన్నారు. బొగ్గుగని ప్రాంతాల్లో కమ్యూనిస్టుల పోరాట ప్రాంతాల్లో ఘననీయమైన ఆధిక్యత లభించిందన్నారు. కాంగ్రెస్, సీపీఐ పొందికతతో సానుకూల ఫలితాలొచ్చాయన్నారు. ఒక స్థానం తీసుకొని పొత్తు కుదుర్చుకునే విషయంలో కొంత తటపటాయించినా.. కమ్యూనిస్టుపార్టీ ఉద్యమ అభిమానులు, శ్రేయోభిలాషులు చట్టసభల్లో కమ్యూనిస్టు గొంతుక కావాలంటే తప్పదని సూచించారని, వారి ఆకాంక్షల కనుగుణంగానే ఫలితం వచ్చిందని తెలిపారు. సీపీఐ(ఎం) సైతం మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని బలపరిచిందని, సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి కాంగ్రెస్‌ను బలపరిచే విషయాన్ని బహిరంగానే వెల్లడించారన్నారు. ఓట్లు తగ్గినా భావజాలం పదిలమేనని, కమ్యూనిస్టుల శక్తిని మారిన ఎన్నికల రాజకీయాల్లో ఓట్లతో పోల్చవద్దని సూచించారు. కమ్యూనిస్టులెప్పుడూ రాజకీయ వృత్తిని పవిత్రంగానే చూస్తారని, పదవుల కోసం, ఆర్థిక వ్యవహారాల కోసం రాజకీయాలు చేయరని, ప్రజల పక్షానే రాజకీయాలు చేస్తారన్నారు. రాజకీయాలంటే ఏహ్య భావం కలుగుతుందన్నారు. అందుకే కమ్యూనిస్టు పార్టీ దామాషా ప్రాతిపదికన ఎన్నికలు జరగాలని డిమాండ్ చేస్తున్నదన్నారు. ప్రజాప్రతినిధిగా కమ్యూనిస్టుపార్టీ శాసనసభ్యునిగా బాధ్యతయుతమైన వివక్షంగా పనిచేస్తామని, ప్రజల పక్షాన నిలబడతానని తెలిపారు. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల సహకారంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా కూనంనేనిని పలువురు అభినందించారు. సీపీఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, ఇండియన్ లాయర్స్ అసోసియేషన్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్, చాంబర్ ఆఫ్ కామర్స్, గ్రానైట్ అసోసియేషన్, కాంగ్రెస్, సీపీఐ(ఎం), టీడీపీ, వివిధ పార్టీల నేతలు, ప్రయివేటు విద్యాసంస్థల యాజమాన్యాలు పూలమాలు, శాలువాలతో సన్మానించారు. ఈ సభలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు కూరపాటి వెంకటేశ్వరరావు, సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కె. సాలీర్పాషా, పట్టణానికి చెందిన ప్రముఖులు డాక్టర్ సి. గోర్కీ, చెరుకూరి కృష్ణమూర్తి, చిన్నికృష్ణారావు, వేజర్లసురేష్, నవీన్, పోట్ల మాధవరావు, గరికపాటి వెంకట్రావు, ఉప్పుల వెంకటరమణ, డాక్టర్ యలమంచలి రవీంద్రనాద్, డాక్టర్ బాగం కిషన్‌రావు, డాక్టర్ జి.వెంకటేశ్వరరావు, డాక్టర్ సి.భారవి, ఎన్‌టీయూ నాయకులు సామినేని సురేష్, సీపీఐ కంట్రోల్ కమిషన్ ఛైర్మెన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రాబాలు, ఎస్‌కె. జానిమియా, కొండవర్తి గోవిందరావు, సిద్ధినేని కర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఆరుట్ల బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు

- బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు
- కార్తీక పౌర్ణమి ప్రారంభమైన బుగ్గ జాతర
- మంగళవారం అమావాస్యతో ముగిసిన జాతర
- అక్కడ ప్రత్యేకత పడమటి నుంచి తూర్పు వైపుకు నీరు ప్రవహిస్తుంది



మంచాల - ప్రభాత సూర్యుడు : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలంలోని ఆరుట్ల గ్రామంలో కొలువై ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి బుగ్గ జాతర ఉత్సవాలు కార్తీక మాసం పౌర్ణమి నుంచి 15 రోజులు పాటు జరిగాయి. అరణ్యవాసంలో ఉన్న రాముడికి శివుడు ప్రత్యక్షమైన చోటు కాబట్టే ఇక్కడ స్వామి రామలింగేశ్వరుడిగా వెలిశాడని ప్రతీతి. పవిత్రమైన సెలయేటి చెంతన వెలసినందున బుగ్గ రామలింగేశ్వరుడిగా పేరు వచ్చింది. అడవిలో పుట్టే ఈ నీటి ప్రవాహం శివుడిని అభిషేకించడానికే పుట్టిందా అన్నట్లు తూర్పు నుంచి పడమరకు ప్రవహించి తిరిగి ఆడవిలో ప్రవేశించి అదృశ్యం అవుతుంది. కార్తీకపౌర్ణమి నుంచి ప్రారంభమైన బుగ్గ రామలింగేశ్వరస్వామి జాతర మంగళవారం అమావాస్యతో ముగిసింది. 15రోజుల పాటు జరిగిన జాతరలో వివిధ జిల్లాల నుంచి లక్షకు పైగా భక్తులు పుణ్యస్నానాలను ఆచరించి మొక్కులు తీర్చుకున్నారు. మండల పరిధిలోని ఆరుట్ల గ్రామ సమీపంలో ఉన్న బుగ్గరామలింగేశ్వర స్వామి జాతరకు అమావాస్య రోజు ఉదయం నుంచే పెద్ద ఎత్తున భక్తులు రావడంతో ఆ ప్రాంతమంత భక్తులతో కిటకిటలాడడమే కాకుండా శివనామ స్మరణతో మార్మోగింది. అమావాస్య కావడంతో ఉదయం 3 గంటల నుంచి భక్తులు దేవాలయానికి చేరుకొని కార్తీక స్నానాలు ఆచరించి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా స్వామి వారి ఆలయ ప్రాంగణంలో సత్యనారాయణస్వామి వ్రతాలు, శివలింగం, తులసికోట వద్ద మహిళలు కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం కబీర్‌దాస్ మందిరంలోని నాగన్న పుట్ట, నర్సింహ్మబాబా సమాదిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు శాస్త్రోక్తంగా స్వామి వారికి పూజలు నిర్వహించడం జరిగింది స్వామివారిని దర్శించుకున్న అనంతరం భక్తులు కుటుంబ సమేతంగా వన భోజనాలతో ఆనందంగా గడిపారు. ఈ బుగ్గ జాతరకు ఆరుట్ల గ్రామసర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, ఉప సర్పంచ్ పాండాల జంగయ్య గౌడ్ గ్రామ పాలకవర్గంతో కలిసి బుగ్గ జాతర ముగిసే వరకు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా విద్యుత్తు,మంచినీరు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ, అనారోగ్యం సంభవిస్తే వైద్య సిబ్బంది, ఆలయ ప్రాంగణం అంతా పరిశుభ్రంగా ఉండడానికి గ్రామపంచాయతీ సిబ్బంది, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా నిఘా నేత్రాలు ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరిగింది. బుగ్గ జాతర ప్రారంభం నుండి ముగింపు వరకు జాతర విజయవంతం కావడానికి సహకరించిన ప్రజలకు, వివిధ శాఖల అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, నాతోటి పాలకవర్గానికి ప్రతి ఒక్కరికి పేరుపేరునా సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## రూ.56 వేల కోట్ల అప్పుల్లో పౌరసరఫరాలశాఖ

- రూ.11 వేల కోట్ల నష్టాలు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- వంద రోజుల్లో రూ.500 గ్యాస్ సిలిండర్




హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు: రాష్ట్ర పౌరసరఫరాలశాఖ రూ.56 వేల కోట్ల అప్పులు, రూ.11 వేల కోట్ల నష్టాల్లో ఉందని ఆ శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని పౌరసరఫరాలశాఖ కార్యాలయంలో ఆ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి మంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పౌరసరఫరాలశాఖకు సహకరించకపోవడంతోనే అది అప్పులు, నష్టాల పాలైందన్నారు. ప్రజలకు 1.8 మెట్రిక్ టన్నుల బియ్యం ఉచితంగా ఇస్తున్నట్టు తెలిపారు. ఒక కిలో బియ్యాన్ని రూ.39కు కొనుగోలు చేసి ఉచితంగా ఇస్తున్నామని వివరించారు. పేదలు ఉపయోగించుకోకుంటే నిరుపయోగం అవుతుందన్నారు. మొక్కుబడిగా కాకుండా లోపాలు ఎక్కడున్నాయో వెతకాలని సూచించారు. ప్రజల నుంచి సమాచారం సేకరించాలని కోరారు. పేదలకు ఇచ్చే బియ్యం తినే విధంగా ఉండాలే తప్ప వేరే విధంగా దుర్వినియోగం కాకుండా చూడాలన్నారు. రైస్ మిల్లర్ల నుంచి బియ్యం సేకరణలో ఎందుకు జాప్యం జరుగుతోందని ప్రశ్నిస్తారు. రైతుల నుంచి పౌరసరఫరాలశాఖ ద్వారా కొనుగోలు చేస్తున్న ధాన్యం వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు వంద రోజుల్లో రూ.500కు గ్యాస్ సిలిండర్‌ను అందజేస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. వరికి రూ.500 బోనస్ అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కరికి ఒక కిలో బియ్యమే ఉచితంగా ఇచ్చిందనీ, మిగితా ఐదు కిలోలు కేంద్రం ఇచ్చిందని తెలిపారు. లబ్దిదారుల నుంచి బియ్యం దారి మళ్లకుండా తినగలిగే బియ్యాన్నే ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అన్ని విషయాలపై మళ్లీ సమీక్షించాలని కమిషనర్‌ను ఆదేశించారు. రైతులకు డబ్బులు వెంటనే అందే విధంగా చూడాలన్నారు. రైస్ మిల్లర్ల వద్ద రూ.18 వేల కోట్ల విలువైన ధాన్యం, పౌరసరఫరాల సంస్థ వద్ద 1.17 లక్షల మెట్రిక్క టన్నుల ధాన్యం ఉందని వివరించారు. రేషన్ కార్డుదారుల్లో 89 శాతం మందే బియ్యం తీసుకుంటున్నారని తెలిపారు. కొత్త రేషన్ కార్డులివ్వాలనే డిమాండ్‌ను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిర్ణయం తీసుకుంటామని ఉత్తమ్ చెప్పారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215